తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
శుక్రవారం 24 -5-2024
పేజీలు :8



## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్నీ తుస్సుమన్నాయి: హరీష్ రావు

భూపాలపల్లి జిల్లా: బీఆర్ఎస్ సీనియర్ నేత  మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శలు గుప్పించారు. గురువారం భూపాలపల్లి లో పర్యటించిన ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నిక జరిగినప్పుడల్లా మనమే గెలిచామని, బిట్స్ పిలానిలో గోల్డ్ మెడలిస్ట్ ఆయన రాకేష్ రెడ్డిని ( గెలిపించుకోవాలని పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ తుస్సుమన్నాయని, కాంగ్రెస్ ప్రచారంలో 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారని, జాబ్ క్యాలెండర్ పత్తా లేకుండా పోయిందని హరీష్ రావు విమర్శించారు. ఉపాధ్యాయుల మీద లాఠీ ఛార్జ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. సన్న బియ్యానికే మద్దతు ధర ఇస్తారట.. మన తెలంగాణాలో దొడ్డు బియ్యం ఎక్కువగా పండిస్తామని... పండించిన రైతుల పరిస్థితి ఎంటని ఆయన ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచిందని, మహిళా గ్రాడ్యుయేట్‌లు కూడా బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్నారన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మధిర మే 23 ప్రజా జ్యోతి :** పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం పట్టణానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాచర్ల క్రాంతి మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు  అంజయ్య మాదిగ మధిర నియోజకవర్గ నాయకులు ఎంఎస్ఎఫ్ స్టూడెంట్ యూనియన్ మధిర మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్  మండల అధ్యక్షులు కొండూరు రాజేష్ మాదిగ, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు మేకల వరయ్య మాదిగ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ యావత్తు అనే రంగాల్లో అభివృద్ధి సాధించిందని మరోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వ్యక్తం చేశారు ఎన్నికల పొత్తులో భాగంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సందర్భంగా వారు కోరారు







**జూలై 4వతేదీతో ముగియనున్న గడువు**

**ఇంకా మొదలుకాని ఎన్నికల కసరత్తు**

**ప్రత్యేకాధికారులను నియమించే అవకాశం**

**మండలాల పునర్విభజన, రిజర్వేషన్లపై అస్పష్టత**

**గతంలో రెండు నెలలు ముందుగానే ఎన్నికలు**

**ఈసారి సకాలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ పోరు జరిగేనా?**

హనుమకొండ,  ఉమ్మడి వరంగల్ జిల్లాలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్పీటీసీ లు), మండల పరిషత్తుల ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ లు) ఎన్నికలు గడువులోపు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు మాదిరిగానే జిల్లా, మం డల పరిషత్తులకు కూడా ప్రత్యేక పాలనాధికారులను నియమిం చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ప్రాదేశిక ని యోజవర్గాల పాలక వర్గాల గడువు జూలై 4వ తేదీతో ము గియనున్నది. వాస్తవానికి 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్లు ముగియక ముందే.. రెండు నెలల ముందు గానే.. అంటే మే 15న ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో అప్పుడు ఎన్నికైన కొత్త పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టడానికి రెండు నెలలు వేచి ఉండాల్సి వచ్చింది. కానీ ఈ సారి గడువు సమీపిస్తున్నా ఇప్పటి వరకు ఎన్నికల సమరంపై కసరత్తు ప్రారంభం కాలేదు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపుతో లోకసభ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. ఆ తర్వా త వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించే దిశగా ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. మూడు విడతలుగా జరిగే ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడానికి కనీసం రెండు నెలలైనా పడుతుంది. అప్పటికీ ప్రాదేశిక పాలకవర్గాల గడువు ముగు స్తుంది. ఆతర్వాతగానీ ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేపట్టే అవకాశాలు లేవు. అయితే పంచాయతీ ఎన్నికల కన్నా ప్రాదేశిక ఎన్నికల విషయంలో కొంత అనిశ్చితి నెలకొని ఉన్నది. స్పష్టత రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కొంత ముందస్తు కసరత్తు చేయాల్సి ఉన్నది.

2019లో ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగి జడ్పీ లు కొలువు దీరిన తర్వాత తదనంతర కాలంలో కొన్ని జిల్లాలు, మండలాల పునర్విభజన జరిగింది. దీనితో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల మార్పు జరిగింది. ఒక జిల్లాలో ఉన్న ప్రాదేశిక నియో జకవర్గాలు మరో జిల్లా పరిధిలోకి వెళ్లాయి. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మారడం ఇందుకు ఉదాహరణ.

## రోడ్డు ప్రమాదం లో రికార్డు అసిస్టెంట్ మృతి.

**సత్తుపల్లి మే 23 (ప్రజా జ్యోతి) ఆర్. సి.:** ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలోని సిద్ధారం రోడ్లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆత్మకూరు ప్రసాద్ (38) సిద్ధారం రోడ్ లో నుంచి సత్తుపల్లి వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనటం తో మృతి చెందాడు. మృతుడికి భార్య విజయ కుమార్తె కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఎన్ఎంఎంఎస్ కు మేడేపల్లి విద్యార్థులు ఎంపిక

పలువురు అభినందన.



**ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి):** నేషనల్ మీనీ మెరిట్స్ స్కాలర్షిప్ టెస్ట్ లో మండలపరిధిలో మేడేపల్లి హైస్కూల్ కు చెందిన 11మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఎంపికయ్యారని పాఠశాల పిఈటి బి కృష్ణయ్య గురువారం తెలిపారు.వీరిలో పాఠశాల నుండి జిల్లాస్థాయిలో టాపర్గా నిలిచిన దుశర్ల యశ్వంతి అనే విద్యార్థి%శీ% ప్రథమ ర్యాంకు సాధించిందని ఆయన పేర్కొన్నారు.ఎన్ఎంఎంఎస్ టెస్ట్ కు ఎంపికైన వారిలో 1.దుశర్ల యశ్వంతి,2.జూలకంటి పునీత్ రెడ్డి,3.తోట ఆనంద్ తీర్థ,4.కటికాల లావణ్య,5. రెడ్డిమల్ల వరుణ్ సందేశ్,6.బయ్యం చందన,7. చెన్ను సింధు,8.పెండ్యాల సాత్విక్, 9.ఎలకల కార్తీక్, 10.బొడ్డు ముఖేష్,ఎస్సీ కేటగిరీలో,11.రెడ్డిమల్ల హర్షిత. బిసి కేటగిరిలో ఉత్తీర్ణత సాధించారు. వీరందరికీ ఇంటర్మీడియట్ చదువు పూర్తి వరకు సంవత్సరానికి రూ 12 వేల రూపాయలు స్కాలర్షిప్ అందనున్నది. ఈవిద్యా సంవత్సరంలో విద్యార్థులకు చదువులో శ్రద్ధ కనపరిచి, ఉపాధ్యాయులందర్నీ,భాగస్వాములు చేసేలాగా టైం టేబుల్ లో ప్రతి సబ్జెక్టు బోధనతోపాటు,ఎన్ ఎంఎంఎస్ లో మెలకువలు బోధిస్తూ సాధన చేసేలా కృషి చేశామని,దీంతోపాటు సిఆర్పి నర్సింగరావు దూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని పిఈటి చెప్పారు. ఎన్ఎంఎంఎస్ టెస్ట్ కు మేడేపల్లి హైస్కూల్ నుండి 11 మంది విద్యార్థిని,విద్యార్థులు జిల్లాలో ఎంపిక కావటం విశేషం.మేడేపల్లి హైస్కూల్ నుండి నేషనల్ మీనీ,మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులను ఎంపీపీ సామినేని హరిప్రసాద్ తోపాటు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నాగేశ్వరరావు, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,గ్రామ మాజీ సర్పంచ్ లు కొత్తపల్లి నాగలక్ష్మి,సామినేని రమేష్,పాఠశాల పీఈటి కృష్ణయ్య,గ్రామ పెద్దలు భాస్కరరావు,ఉపేందర్ లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విత్తన దుకాణాల మండల వ్యవసాయ అధికారి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.

**కారేపల్లి, మే 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని పలువిత్తన దుకాణాలలో గురువారం మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. రాజారాంలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన దుకాణాల డీలర్లు నాణ్యమైన విత్తనాలు రైతులకు అమ్మాలని స్టాక్ బోర్డులు, అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన లైసెన్స్ కాపీలు విధిగా షాప్ నందు ఉంచుకోవాలని సూచించడం జరిగింది. అనుమతి లేని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే, ఎంఆర్పి ధర కన్నా ఎక్కువగా అందినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు.



## కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వంమే

**చింతకాని మే 23( ప్రజా జ్యోతి) :** కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు గురువారం ఖమ్మంలో జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ పాలల్లో ప్రజలందరి జీవితాలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు మోడీజీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఇన్సూరెన్స్ పథకాలు కావచ్చు ఆరోగ్య బీమా కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి పాలనలో పేద ప్రజలకు అందాల్సిన ప్రతిఫలాలు అనేకం అందించామని అది చూసే ప్రజలు ఆకర్షితులుగా మారి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు అని అన్నారు మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మళ్లీ మోడీ ప్రధానమంత్రి అవుతాడని దీంట్లో ఎలాంటి అభ్యంతరం లేదని అనుమానాలు లేవని ప్రజలకు తెలిపారు బిజెపి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా దగ్గరుండి వాటిని పరిష్కరించే బాధ్యత బిజెపి పార్టీకి తీసుకుంటదని ధైర్యం చెప్పారు అనంతరం వందనం మాజీ సర్పంచ్ కోరిపల్లి సునీత, శ్రీను దంపతులు టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని బిజెపి తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు ఆలస్యం ప్రసాద్ రామారావు కోరిపల్లి శ్రీను కొండల్ పానకాలరావు గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు






## తీన్మార్ మల్లన్నను గెలిపించి, బీజేపీ,బీఆర్ఎస్ లకు బుద్ది చెప్పండి.

### ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో పువ్వాళ్ళ, రాయల,జావిద్.

**ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి):** ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ,సిపిఐ(ఎం), టీజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,టీపిసిసి సభ్యులు,మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ మహ్మద్ జావిద్ కోరారు.ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో కొమ్మినేని రమేష్ బాబు అధ్యక్షతన కార్యకర్తలతో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్, నల్గొండ,ఖ మ్మం జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్,బిజెపి తప్పుడు విధానాలతో అబద్దాలు చెప్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బిచ్చాల బిక్షం,దేవరపల్లి ఆదినారాయణరెడ్డి కుక్కల వెంగళరావు, దమ్మాలపాటి సరస్వతి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య,నాయకులు తాటికొండ రమేష్,పిల్లుట్ల రాఘవ,చిలకల రామకృష్ణ పసుపులేటి దేవేంద్రం,చెరుకుపల్లి రాంబాబు,భూక్య ధర్మానాయక్,దేవరపల్లి అనంతరెడ్డి,మహమ్మద్ అజ్జర్,వల్లూరి భద్రారెడ్డి,సామినేని వెంకటయ్య,మట్టా బాబురామిరెడ్డి,ఇలవల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం దేవాలయంలో శ్రీరామ సంకీర్తన.



**ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి):** మండలపరిధిలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అవదూతేంద్ర మణికంఠ భజన బృందం ఆధ్వర్యంలో శ్రీరామ సంకీర్తన పారాయణం నామం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో శ్రీరామ నామము జపం మారుమోగింది.

## వేణుగోపాల స్వామి ఆలయ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా" మట్టా రాగమయి

**సత్తుపల్లి,మే 23:( ప్రజా జ్యోతి) ఆర్. సి.:** పట్టణంలోని జవహర్ నగర్ లో గల రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ పున ప్రతిష్ట శిలా ధ్వజము , బొడ్రాయి ప్రతిష్ట 40 రోజులు గడిచిన సందర్భంగా గురువారం కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు అధికంగా పాల్గొన్నారు.



# నేటి నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి.

ప్రిన్సిపాల్ ఎం. సింహాచలం.



**కారేపల్లి, మే 23, ప్రజా జ్యోతి: :** సింగరేణి మండల కేంద్రంలో నేటినుండి నిర్వహించనున్న అడ్వాన్సుడు ఇంటర్ ప్రథమ ద్వితీయ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం . సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లుఈ పరీక్షలకు మొత్తం 400 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు సింహాచలం తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలలో కారేపల్లి, కామేపల్లి కస్తూరిబా గాంధీ కళాశాల విద్యార్థులు, మైనార్టీ , గాంధీనగర్ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, కామేపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థి విద్యార్థులు ఈ సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి, మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్ట్ ఇయర్, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహిస్తున్నట్లు , పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన అనుమతి ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

# కన్నతండ్రి జ్ఞాపకార్థం హాస్పిటల్ కు కుమారుడు ఐసియూ బెడ్ వితరణ



**బోనకల్, మే 23, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో గత ఐదేళ్లుగా మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తూ పేదల ఆసుపత్రిగా పేరుగాంచిన మేఘ శ్రీ హస్పిటల్ కు యార్లగడ్డ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారులు యార్లగడ్డ శ్రీనివాసరావు రూ. 20 వేలు విలువ చేసే ఐసియూ బెడ్ ను గురువారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో వైద్యసేవలు అందిస్తూ ఎందరినో ప్రాణప్రాయస్థితి నుంచి కాపాడుతున్న మేఘశ్రీ హస్పిటల్ కు తనవంతుగా మా తండ్రి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఐసియూ బెడ్ ను వితరణగా అందజేయడం జరిగిందన్నారు.ఐసియూ బెడ్ ను అందజేసిన వారిలో నాగేశ్వరరావు భార్య ఆదిలక్ష్మీ, కోడలు శిరీష, మనవళ్లు అయాన్ బాలాజీ, సాకేత్ కుమార్ లు తదితరులున్నారు. ఆసుపత్రికి ఐసియూ బెడ్ ను అందజేసిన నాగేశ్వరరావు కుటుంబసభ్యులకు మేఘశ్రీ హాస్పిటల్ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్, వైద్యులు డి సాయికుమార్, బిపి, షుగర్ క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, యంగల గిరి కృతజ్ఞతలు తెలిపారు.

## భవనం పై నుంచి పడి వ్యక్తి మృతి...



**సత్తుపల్లి మే 23 ప్రజా జ్యోతి ఆర్. సి:** భవనం పై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తుంబూరు గ్రామంలో చోటుచేసుకుంది... పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తుమ్మూరు గ్రామానికి చెందిన పిన్నబోయిన శ్రీనివాసరావు 52 తన ఇంటి రేకులు కురుస్తున్నాయి అని పైకి ఎక్కి సరిచేస్తుండగా ప్రమాద వశాత్తూ కాలు జారి పడిపోవటం తో తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందాడు.మృతుడికి భార్య సరస్వతి కుమార్తె కుమారుడు వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయ బావిలో పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతి.

**ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి):**మండల కేంద్రమైన ముదిగొండకు చెందిన యామాల రాము(40) ట్రాక్టర్ డ్రైవర్ ముదిగొండ ఊర చెరువు సమీపంలో వ్యవసాయ పొలంలో పనిచేస్తూ దాహం వేస్తుండగా పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో నీళ్లు తాగినందుకు దిగగా ప్రమాదవశాత్తు బావిలో పడ్డాడు.దీంతో రాముకు ఈత రాకపోవడంతో మృతి చెందాడని ఎస్ఐ గజ్జెల నరేష్ గురువారం తెలిపారు.మృతుడు రాము అక్క కందిమల్ల సరస్వతి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాల పంపిణి



**కల్లూరు మే 23(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కల్లూరు నందు జీలుగు విత్తనాలు రాయితీ పై జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయ నిర్మల గురువారం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎవ్వరు పంట అవశేషాలను కాల్చ వద్దని తెలిపారు. కాల్చడం వలన భూమిలో మేలు చేసే సూక్ష్మ జీవులు నశించిపోతాయని, పర్యావరణానికి హాని జరుగుతుందని తెలియజేసారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. గ్రామాల్లో రాత్రి కి రాత్రి వచ్చి విక్రయించే నకిలి విక్రయ దారులనుండి ఎట్టి పరిస్తుతుల్లో కొనుగోలు చేయరాదు.కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదు ను తప్పనిసరిగా తీసుకోవాలి. రసీదు పై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం పేరు,లాట్ నెంబర్, గడువు తేదీ ఉండేలా చూడాలి.లూస్ గా ఉన్న సంచులు,పగిలిన ప్యాకెట్ డబ్బాలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. కానుకలు ఎరగా చూపి రైతులను ఆకట్టుకోదలచిన కంపెనీలను నమ్మి మోసపోవద్దని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ఏడీఏ యు నరసింహారావు,ఏవో ఎం రూప,సీఈఓ బి శ్రీనివాసరావు, ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

# మల్లన్నకే మొదటి ప్రాధాన్యత

**ప్రజా సమస్యలపై స్పష్టమైన వైఖరి మల్లన్నది. కాంగ్రెస్ పార్టీ హామీలకు కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**



**కారేపల్లి,మే23,ప్రజాజ్యోతి:** శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకును గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,ఎమ్మెల్సీ ఎన్నికల వైరా ఇంచార్జ్ బొర్ర రాజశేఖర్ లు అన్నారు.నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వై ఎస్ఎన్ గార్డెన్ లో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ప్రశ్నించటమే తన బాధ్యతగా భావించి,మనందరి తరపున శాసనమండలిలో ప్రజాస్వామ్య మనుగడకై పోరాడాలంటే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ కు పిలుపునిచ్చారు.తనను వైరా నియోజకవర్గంలో ఏ విధంగా అత్యధిక మెజార్టీతో గెలిపించారో అదే రకమైన మెజారిటీని మల్లన్నకు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సమన్యాయం చేస్తుందని, ఇచ్చిన హామీలను వరుస క్రమంలో నెరవేర్చుతుందని అన్నారు.గ్రాడ్యుయేట్స్ కు ఏ నాయకుడైతే తమకు న్యాయం జరుగుతుందని అనుకుంటారో,అలాంటి నిరుద్యోగ సమస్యలపై పోరాడి జైలు జీవితాన్ని సైతం అనుభవించిన వ్యక్తి మల్లన్న అని,ఇలాంటివ్యక్తి శాసనమండలిలో ఉంటే సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు.ప్రజా సమస్యలపై స్పష్టంగా పోరాడి ఎదిరించి తన మార్కుని చూపిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని,నిరుద్యోగ సమస్యలపై పోరాడి జైలు జీవితాన్ని సైతం అనుభవించి,తెలంగాణ యువతకు తన వాణి బాణి వినిపించిన వ్యక్తి మల్లన్న అని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సింగరేణి మండలం మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి,జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కోఆప్షన్ సభ్యులు రైతుబంధు మాజీ మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను నాయక్,నాయకులు మల్లెల నాగేశ్వరరావు, సిపిఐ(యం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, అనిస్,మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్,ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రతాప్,కిసాన్ సెల్ అధ్యక్షులు కడియాల సుధాకర్,షాదీ ఖానా చైర్మన్ షఫీ, యువ నాయకులు హర్షా నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల తనిఖీ..

**కారేపల్లి, మే 23, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని పలువిత్తన దుకాణాలలో గురువారం మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. రాజారాంలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన దుకాణాల డీలర్లు నాణ్యమైన విత్తనాలు రైతులకు అమ్మాలని స్టాక్ బోర్డులు, అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన లైసెన్స్ కాపీలు విధిగా షాప్ నందు ఉంచుకోవాలని సూచించడం జరిగింది. అనుమతి లేని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే, ఎంఆర్పి ధర కన్నా ఎక్కువగా అందినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు.